విద్యార్థులకు సమర్థవంతమైన బోధన అందించాలి

ఎదులాపురం, ఫిబ్రవరి 28 : మెరుగైన విద్యాబోధన అందించి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు వివిధ అంశాల లో శిక్షణ ఇస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారిణి ప్రణీత తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాల ఆధారంగా బోధన చేపట్టి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఆదిలాబాద్‌లోని తిర్పెల్లి హిందీ మీడియం హైస్కూల్‌లో ఇటీవల డీఎస్సీలో నూతనంగా నియామకమైన ఉపాధ్యాయులకు శుక్రవారం వృత్యంతర ప్రేరణ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈవో ప్రణీత పాల్గొని మాట్లాడారు. తరగతి గదిలో విద్యార్థులకు సమర్థవంతమైన బోధన అందించాలని సూచించారు. విద్యా ప్రమాణాలు, అభ్యాస ఫలితాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు సుజాత్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక విధులపై అవగాహన

ఎదులాపురం, ఫిబ్రవరి 28 : ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పౌరశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో విస్తృత ఉపన్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అతిక్ బేగం అధ్యక్షత వహించారు. ఇందులో భాగంగా శుక్రవారం విశ్రాంత పౌరశాస్త్ర సహాయ అధ్యాపకురాలు సుజాత ప్రాథమిక విధులు అనే అంశం గురించి వాటి యొక్క ప్రాముఖ్యత, వాటి ఉపయోగం గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఘుగణపతి, అర్థశాస్త్ర అధ్యాపకులు శ్రీనివాస్, ముబారక్, స్వామి, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి సెమిస్టర్ పరీక్షలు

భైంసా, ఫిబ్రవరి 28 : నిర్మల్ జిల్లా భైంసాలోని గోపాల్ రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టడీ సెంటర్‌లో చదువుతున్న విద్యార్థులకు మార్చి 1వ తేదీ నుంచి సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమవుతున్నట్లు ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు మార్చి 21వ తేదీ వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. కావున విద్యార్థులు సకాలంలో హాజరు కావాలని కోరారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్‌టికెట్‌తో పాటు ఐడెంటీ కార్డు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.

జాతీయ స్థాయి నెట్‌బాల్ క్రీడా పోటీలకు విద్యార్థి ఎంపిక

వెంకటేశ్

బాసర, ఫిబ్రవరి 28 : నిర్మల్ జిల్లా బాసర ఆర్జీయూకేటీ విద్యార్థి వెంకటేశ్ జాతీయ స్థాయి నెట్‌బాల్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 28వ తేదీ నుంచి మార్చి 3వ తేదీ వరకు కలింగ, హర్యానాలో జరగనున్న జాతీయ స్థాయికి ఎంపికయ్యాడని పేర్కొన్నారు. నెట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీల్లో ట్రిపుల్ఐటీ విద్యార్థి ఎంపిక కావడంపై విద్యార్థిని వీసీ అభినందించారు.

వాటర్ ప్యూరిఫైడ్ మిషన్ వితరణ

దస్తురాబాద్, ఫిబ్రవరి 28 : నిర్మల్ జిలా దస్తురాబాద్ లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు వెంకట నర్సింహారావు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు వాటర్ ప్యూరి ఫైడ్ మిషన్ అందజేశారు. ఎంఈవో గంగాధర్, హెచ్ఎం కోట వేణు ఆయనతో వాటర్ ప్యూరి ఫైడ్ మిషన్‌ను ప్రారంభించారు. ఉపాధ్యాయుడు వెంకట నర్సింహారావుకు హెచ్ఎం కృతజ్ఞతలు తెలిపారు. కార్యమంలో ఉపాధ్యాయులు కొమురయ్య, వెన్నెల, లావణ్య, జ్యోతి, సీఆర్పీ తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర కుస్తీ పోటీలు

కుంటాల, ఫిబ్రవరి 28 : నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని ఓలా గ్రామంలోని శివాలయం ఆవరణలోని మహాశివరాత్రి పురస్కరించుకుని అంతర్రాష్ట్ర కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి మల్లయోధులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు కుస్తీ పోటీలు తిలకించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కుంటాల ఎస్ఐ భాస్కరాచారి ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు నాలం శ్రీనివాస్, ఎండపల్లి అశోక్, వెంకటేశ్, పాల్గొన్నారు.

ముస్లింలతో శాంతి కమిటీ సమావేశం

కుభీర్, ఫిబ్రవరి 28 : రంజాన్ మాసంలో భాగంగా నిర్మల్ జిల్లా కుభీర్ పోలీస్ స్టేషన్‌లో రూరల్ సీఐ నైలు నాయక్ శుక్రవారం ముస్లింలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. పండుగను శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ రవీందర్, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

ఎదులాపురం, ఫిబ్రవరి 28 : ఆదిలాబాద్‌లోని శివాజీచౌక్‌లో గల మారెమ్మ ఆలయంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. గర్భగుడి తాళాలు పగులగొట్టి హుండీని లూటీ చేశారు. అందులో ఉన్న దాదాపు రూ.30 వేల నగదుతో పాటు అమ్మవారి 3 మాసాల బంగారు పుస్తెలతాడు, ముక్కు పుడకను దొంగలు దోచుకెళ్లారు. శుక్రవారం ఉదయం గమనించిన సిబ్బంది ఆలయ కమిటీ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో కమిటీ అధ్యక్షుడు బాదం గంగన్న వన్ టౌన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సునీల్ కుమార్ తెలిపారు.

సృజనాత్మక శక్తి పెంపొందించేందుకు కృషి

సాంకేతిక ఆవిష్కరణలను ప్రదర్శించి వివరిస్తున్న విద్యార్థులు

ఎదులాపురం, ఫిబ్రవరి 28 : ఆదిలాబాద్‌లోని సంజయ్ గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్, కళాశాలలో నిర్వహించిన సృజన టెక్ ఫెస్టివల్-2025 కార్యక్రమంలో భాగంగా పలు విభాగాలకు సంబంధించి విద్యార్థులు రూపొందించిన సాంకేతిక ఆవిష్కరణలను ప్రదర్శించారు. వాటి పనితీరు గురించి వివరించిన విధానం ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బీ రాంబాబు, విద్యార్థులు, అధ్యాపకులు, శాఖాధిపతులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి

● జిల్లా పరిశ్రమల అధికారి పద్మభూషణ్‌రాజు

ఎదులాపురం: అవగాహన కల్పిస్తున్న జిల్లా పరిశ్రమ అధికారి పద్మభూషణ్‌రాజు

ఎదులాపురం, ఫిబ్రవరి 28 : ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని జిల్లా పరిశ్రమల అధికారి పద్మభూషణ్‌రాజు సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా జన్ శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆదిలాబాద్‌లోని టీటీడీలోని సమావేశ మందిరంలో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల అధికారి పద్మభూషణ్ రాజు మాట్లాడుతూ మహిళలకు పొదుపు తీరు, పథకాల ప్రయోజనాలపై తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎల్‌డీఎం ఉత్పల్ కుమార్, జేఎస్ఎస్ చైర్మన్ సురేందర్, డైరెక్టర్ శ్యామల, పీఎం విశ్వకర్మ జిల్లా మెనేజర్ రాజేందర్ పాల్గొన్నారు.

ఉట్నూర్:పోస్టర్లు ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

ప్రతి ఒక్కరూ చదువుకోవాలి

ఉట్నూర్, ఫిబ్రవరి 26 : నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ఉట్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీలత, గణేశ్, తిరుపతి, సుజాత, నవీన్, శివప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల రక్షణే పోలీసుల కర్తవ్యం

దస్తురాబాద్, ఫిబ్రవరి 28 : ప్రజల రక్షణే పోలీసుల కర్తవ్యమని ఏఎస్సీ రాజేశ్‌మీనా అన్నారు. నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలంలోని దేవునిగూడెం గ్రామంలో శుక్రవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సరియైన పత్రాలు లేని 40 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు, మూడు నంబర్ ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. అనంతరం ఏఎస్సీ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని, ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ వెళ్లవద్దని అన్నారు. పిల్లల సంరక్షణపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. గుర్తు తెలియని ఫోన్ నంబర్ల నుంచి కాల్స్ వస్తే ఓటీపీలు చెప్పవద్దని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వాహనాలకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. కార్యక్రమంలో సీఐ సైదారావు, ఎస్ఐలు శంకర్, కృష్ణాసాగర్ రెడ్డి, రాహుల్ గైక్వాడ్, హన్మాండ్లు, ఏఎస్ఐలు పాల్గొన్నారు.

వావానాలను పరిశీలిస్తున్న ఏఎస్సీ రాజేశ్ మీనా

విద్యార్థుల భవిష్యత్‌లో ఉపాధ్యాయులు కీలకం

ఏలేటి లింగారెడ్డి దంపతులను సన్మానిస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

బోథ్, ఫిబ్రవరి 28: విద్యార్థుల భవిష్యత్‌లో ఉపాధ్యాయులు పాత్ర కీలకమని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని పొచ్చెర గ్రామానికి చెందిన ఏలేటి లింగారెడ్డి బోథ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగ విరమణ పొందారు. గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చేదిద్దే అరుదైన అవకాశం ఉపాధ్యాయులకు దక్కుతుందన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో లింగారెడ్డి పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు దివాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సురేందర్ యాదవ్, డాక్టర్ స్వామి, ఏనుగు వెంకట రమణ రెడ్డి, నరేందర్ రెడ్డి, చింటు రెడ్డి, రాజు, రాజారెడ్డి అభిరాంరెడ్డి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

మహ్మద్ కలీం కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న ఎస్పీ గౌష్ ఆలం, ఏఎస్పీ, డీఎస్పీలు

ఎదులాపురం, ఫిబ్రవరి 28 : సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన భీంపూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ మహ్మద్ కలీం కుటుంబ సభ్యులతో కలిసి శేష జీవితం ఆనందంగా గడపాలని ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. శుక్రవారం కుటుంబ సమేతంగా జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ గౌష్ ఆలం మొదటగా కుటుంబ సభ్యుల సమక్షంలో మహ్మద్ కలీం దంపతులకు పూలమాల వేసి శాలువాతో సత్కరించి బహుమతి ప్రదానం చేసి అభినందించారు. ఎస్ఐ మహ్మద్ కలీం. చివరగా ఎస్పీ , సిబ్బంది కరతాల ధ్వనుల నడుమ వాహనం వరకు వచ్చి సాధారంగా సాగనంపి, అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బీ సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, జైనథ్ సీఐ సాయినాథ్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ గుణవంత్‌రావ్, సీసీ దుర్గం శ్రీనివాస్, సిబ్బంది కవిత జైస్వాల్, గిన్నెల సత్యనారాయణ, అనసూయ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

భారీ నాగుపాము పట్టివేత

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 28: నిర్మల్‌లోని బంగల్‌పేట్ మహాలక్ష్మీ వాడలోని డబుల్ బెడ్రూం ఇండ్ల ప్రాంతంలో ఓ యజమాని ఇంటిలోకి గురువారం అర్ధరాత్రి భారీ నాగుపాము చొరబడింది. వెంటనే గమనించిన కుటుంబీకులు స్నేక్ క్యాచర్ వనిల్‌కు సమాచారం అందించారు.అర్ధరాత్రి వెంటనే అక్కడికి చేరుకున్న వనిల్ చాకచక్యంగా పామును పట్టకున్నాడు. అనంతరం అటవీ ప్రాంతంలో దానిని వదిలిపెట్టాడు.పాములను పట్టుకుని వాటికి ఏ హాని తలపెట్టకుండా అటవీ ప్రాంతంలో వదిలిపెడుతున్న వనిల్‌ను పలువురు అభినందించారు.

ఉరివేసుకుని ఒకరి ఆత్మహత్య

తానూర్, ఫిబ్రవరి 28 : నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని ఎల్వత్ గ్రామానికి చెందిన జాదవ్ పాండురంగ్ (40) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం..పాండురంగ్‌కు ఐదుగురు కూతుర్లు ఒక కొడుకు ఉన్నారు. బ్యాంకు నుంచి అప్పు తీసుకుని ముగ్గురి కూతుర్ల పెళ్లి చేశాడు. మరో కూతురు పెళ్లికి డబ్బులు లేక ఇంతకు ముందు పెళ్లిళ్లకు తెచ్చిన అప్పు తీర్చలేక ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది మద్యానికి బానిసై గురువారం రాత్రి ఇంటి ముందు ఉన్న చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య సక్కుబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సుద్దవాగులో పడి ఒకరి మృతి

భైంసాటౌన్, ఫిబ్రవరి 28 : నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని కామోల్ గ్రామానికి చెందిన భూమన్న(54) శనివారం సుద్దవాగులో పడి మృతి చెందినట్లు రూరల్ ఎస్ఐ తెలిపారు. వివరాలకు వెళ్లితే....కామోల్ గ్రామానికి చెందిన భూమన్న ప్రతి రోజూ మాదిరిగానే తన మేకలను తీసుకుని మేపడానికి వెళ్లాడు. సుద్దవాగు వద్దకు వెళ్లగానే ఒక మేక అందులో పడడంతో దానిని కాపాడడం కోసం వెళ్లాడు. ప్రమాదవశాత్తు భూమన్న సుద్దవాగులో మునిగి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ తెలిపారు.

ఇల్లు దగ్ధం

ఉట్నూర్ రూరల్, ఫిబ్రవరి 28: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం హస్నాపూర్ గ్రామంలో రాథోడ్ వసంత్ కుమార్‌కు చెందిన పంట చేనులో ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమైంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం కుటుంబ సభ్యులతో కలిసి ఊరికి వెళ్లారు. రాత్రి ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమైంది. ఇంటిలో ఎరువుల సంచులు, జొన్నలు, పత్తి, కందులతో పాటు వ్యవసాయ పనిముట్లు కాలిపోయాయి. రూ.10 లక్షల మేరకు ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు.

హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు రామగిరి హరిబాబు

ఎదులాపురం, ఫిబ్రవరి 28 : వినియోగదారులకు తమకున్న హక్కులపై అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర అధ్యక్షుడు రామగిరి హరిబాబు అన్నారు. కన్జూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ నూతన జిల్లా అధ్యక్షుడిగా షేక్ ఇర్ఫాన్ ఎన్నికయ్యారు. ప్రస్తుత అధ్యక్షుడు దొమ్మటి కిరణ్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు రామగిరి హరిబాబు చేతుల మీదుగా ఇర్ఫాన్ నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం ఆదిలాబాద్‌లోని భవన నిర్మాణ కార్మిక సంఘ భవనంలో జరిగిన చేరికల కార్యక్రమంలో 40 మంది ఆర్గనైజేషన్‌లో చేరారు. వారికి జిల్లా కార్యవర్గ కమిటీ సభ్యులుగా నియామక పత్రాలు ఆయన అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ శివకుమార్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి కిరణ్ కుమార్, కార్యదర్శులు ఆర్ రాజేశ్, జాయింట్ సెక్రటరీ ప్రభాకర్, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

జైనథ్‌లో కుట్టు మిషన్ యంత్రాలను పంపిణీ చేస్తున్న ఏపీఎం

జైనథ్, ఫిబ్రవరి 28: అంతర్జాతీయ టైలర్స్ డే సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లోని ఇందిరమ్మ మండల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్‌హెచ్‌జీ మహిళలకు ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏపీఎం నాగుల భగవాండ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడుతగా ఉమ్మడి మండలంలోని బాలాపూర్, సావాపూర్, లేఖర్‌వాడ, గూడ, దీపాయిగూడ స్వయం సంఘాల మహిళలకు ఈ శిక్షణ ఉంటుందన్నారు. ఖాజా బటన్, బల్క్ మిషన్ల సామగ్రిని మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో కుట్టు మిషన్ నిర్వాహకురాలు కౌట ఎస్‌హెచ్‌జీ లీడర్ ప్రతిభ, ఐకేపీ సీసీలు శ్రీనివాస్ రెడ్డి, గేడం గంగారాం, వెంకట్ రెడ్డి, గ్రామాల స్వయం సంఘాల మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్ర బీడీ ఫెడరేషన్ అధ్యక్షుడికి సన్మానం

బోథ్, ఫిబ్రవరి 28 : తెలంగాణ రాష్ట్ర బీడీ ఫెడరేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన భారతల గోవర్ధన్‌ను శుక్రవారం బోథ్ పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు మేరుగు భోజన్న, ప్రధాన కార్యదర్శి మాసం అనిల్ కుమార్, మేరగు నర్సింహదాసు, బీ నర్సయ్య, బూస రాము, తడక పోశెట్టి, కొండ స్వామి, కొమారి దయాకర్, జక్కుల వెంకటేశ్, గుండు మల్లేశ్, బూస లక్ష్మణ్, కటకం రాజేందర్ ప్రసాద్, కటకం నగేశ్, గణేశ్, కిరణ్, సత్తయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నూనె గింజల సాగుతో అధిక లాభాలు

కోలాంగూడలో నువ్వు సాగును పరిశీలిస్తున్న సేవా స్ఫూర్తి ఫౌండేషన్ మేనేజర్

పెంబి, ఫిబ్రవరి 28: నూనె గింజల సాగుతో అధిక లాభాలు పొందవచ్చని నూనె గింజల పరిశోధన సంస్థ రాజేంద్రనగర్ సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోలాంగుడ గ్రామంలో నూనె గింజల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సేవా స్ఫూర్తి ఫౌండేషన్ మేనేజర్ రత్నాకర్ మాట్లాడుతూ షెడ్యూల్ తెగల ఉప ప్రణాళిక పథకం ద్వారా గిరజనులకు నువ్వు గింజలు ఉచితంగా అందించడం జరిగిందన్నారు. నువ్వు సాగుకు తీసుకోవాల్సిన సస్యరక్షణలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాక్స్ సొసైటీ చైర్మన్ రామేశ్వర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వాగ్దేవి కళాశాలలో వీడ్కోలు

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

బోథ్, ఫిబ్రవరి 28: ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లోని వాగ్దేవి కళాశాలలో శుక్రవారం ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రవీణ్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కార్తీక్, ముత్యం, సతీశ్, అధ్యాపకులు హరీశ్, మహేశ్, దత్తు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రచార కార్యదర్శికి సన్మానం

అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బేల, ఫిబ్రవరి 28 : అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమించబడిన ముర్లిదర్ నాగోశేను మండల బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం బేలలో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంభీర్ రాత్రే, ప్రమోద్ రెడ్డి, యువ నాయకుడు సతీశ్ పవార్, అరుణ్ కోడపా, విఠల్ వరడే, కోరంగే దుమ్మాజీ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాలను పెంచుకోవాలి

ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్న ట్రైనర్

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 28: నూతన ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాలను పెంచుకోవాలని జిల్లా విద్యాధికారి రామారావు అన్నారు. నిర్మల్ జిల్లాలో 2024లో ఉపాధ్యాయులుగా విధుల్లో చేరిన వారికి శుక్రవారం స్థానిక పంచశీల్ కళాశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులందరూ తమ సర్వీసులో విద్యార్థులకు ఏధంగా క్రమ శిక్షణతో మెలిగి పురోగతిని సాధించాలో శిక్షణ అందించారు. కార్యక్రమంలో ఎంఈవో నర్సయ్య, విజయ్ కుమార్, వాణి, తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహం సందర్శన

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 28: నిర్మల్‌లోని నటరాజ్ నగర్‌లో గల ప్రభుత్వ వెనుకబడిన కులాల బాలుర కళాశాల వసతి గృహాన్ని శుక్రవారం రాత్రి అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సందర్శించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా వెనుకబడిన కులాల అధికారి రాజేశ్వర్ గౌడ్, లత, శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

బోథ్: నాగభూషణం పాఠశాలలో విద్యార్థుల ప్రాజెక్టులను తిలకిస్తున్న ఎంఈవో హుస్సేన్

ఇచ్చోడ: విద్యార్థుల ప్రాజెక్టులను తిలకిస్తున్న కేజీబీవీ ప్రత్యేకాధికారి మల్లిక

కుంటాల: కల్లూరు వాసవి హైస్కూల్‌లో..

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

ఎదులాపురం/బేల/బోథ్/ఇచ్చోడ/ ఫిబ్రవరి 28: ఆదిలాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్‌లు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

నిర్మల్‌అర్బన్/సోన్/భైంసా/లోకేశ్వరం/కుంటాల/ముథోల్/దస్తురాబాద్, ఫిబ్రవరి 28: సైన్స్ అంటేనే పరిశీలన, ప్రయోగాలు అని వక్తలు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలని, భవిష్యత్‌లో శాస్త్రవేత్తలు కావాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సూచించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన పలు ప్రదర్శనలు పరిశీలించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు.

ఆర్జీయూకేటీలో..

బాసర, ఫిబ్రవరి 28 : నిర్మల్ జిల్లా బాసర ఆర్జీయూకేటీలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీసీ గోవర్ధన్ మాట్లాడుతూ సైన్స్ దినోత్సవ విశిష్టతను తెలియజేశారు. అదే విధంగా రామన్ ఎఫెక్ట్ గురించి వివరించారు. 2025 జాతీయ సైన్స్ దినోత్సవం దీమ్ విక్షిత్ భారత్ కోసం సైన్స్ అండ్ ఇన్నో వేషన్‌లో ప్రపంచ నాయకత్వం కోసం భారతీయ యువతకు సాధికారత కల్పించడం అనే విషయంపై సంవత్సరం మొత్తం వేడుకలు నిర్వహ